# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

మంగళవారం 30-12-2025 పేజీలు : 8


వరంగల్ : ఈ ఏడాది కూడా పంటల సాగుకు ఢోకా లేకుండా పోయింది. వరుణుడు కరుణించడంతో జిల్లాలో విస్తారంగా కురిసిన వర్షాలతో రైతులు రెండు పంటలు సాగు చేస్తున్నారు. జిల్లాలో గల ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువులు, కుంటలు, వ్యవసాయ బావులు జలకళను సంతరించుకోవడంతో రైతులకు సాగు నీటికి తిప్పలు తప్పాయి. ఈ ఏడాది ప్రారంభం యాసంగి సీజన్‌లో 2,28,728 ఎకరాలు, ఆ తర్వాత వానాకాలం సీజన్‌లో 2,71,615 ఎకరాల్లో వరి, పత్తి, మొక్కజొన్న వంటి పంటలను రైతులు సమృద్ధిగా సాగు చేశారు. ప్రస్తుతం ఈ యాసంగి సీజన్‌కు సమయాత్తం అవుతున్నారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఒక్కటొక్కటిగా అమలు చేస్తున్నది. అర్హులైన రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ తో పాటు గతేడాది వానాకాలం సీజన్‌లో సన్న ధాన్యాన్ని పండించిన రైతులకు క్వింటాలుకు 500 రూపాయల చొప్పున 101 కోట్ల రూపాయలకు పైగా బోనస్ రైతుల ఖాతాల్లో జమ చేసింది. కానీ ఈ ఏడాది యాసంగిలో సన్న రకాలను సాగు చేసిన రైతులు 79,345.16 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించగా, వారికి చెల్లించాల్సిన 39 కోట్ల 67 లక్షల 25 వేల 800 రూపాయల బోనస్ ఇప్పటి వరకు ఇవ్వలేదు. ఆ డబ్బులను ప్రభుత్వం ఇస్తుందా, లేదా అనే విషయమై స్పష్టత లేకుండా పోయింది.

# సాగుకు భరోసా



- రైతులకు కలిసివచ్చిన కాలం - ఆశించిన స్థాయిలో కురిసిన వర్షాలు - ప్రాజెక్టులు, చిన్ననీటి వనరులకు జలకళ - రెండు పంటలకు సరిపడా నీరు
- ఆరంభమైన రైతు భరోసా, యాసంగి సీజన్ నుంచి అమలు - యాసంగిలో సన్నాలకు అందని రూ. 500 బోనస్ - పత్తి రైతులకు దక్కని మద్దతు ధర



ప్రయాణికుల అవస్థలు పడుతున్న పట్టించుకోని పాలకు లు

-సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కమిటీ సభ్యులు మారపల్లి మల్లేష్,వీసీకే పార్టీ రాష్ట్ర యూత్ అధ్యక్షులు అంబాలా అనిల్ కుమార్

మిగతా 5లో...

## ఓడేడు వంతెన నిర్మాణం ప్రజల కలయేనా..?

## ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

ప్రజావాణి కి 167 అర్జీలను ప్రజలు అందజేశారు

అర్జీలను స్వీకరించిన కలెక్టర్ స్నేహ శబరీష్

5 లో..



# కడారి గూడెం చెరువు ఆక్రమణపై అలసత్వం వహిస్తున్న అధికారులు



**వర్ధన్నపేట డిసెంబర్ 29 ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట మండలం, కడారి గూడెం చెరువు ఆక్రమణకు గురి అవుతుందని దానివల్ల ప్రజలకు మరియు రైతులకు ఇబ్బంది కలుగుతుందని ప్రభుత్వ అధికారాలకు ఎన్నిసార్లు విన్నవించుకున్న ప్రభుత్వ అధికారులు ఇప్పటివరకు విషయాన్ని పట్టించుకోకుండా మొద్దు నిద్రావస్థ లో ఉన్నారని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మహేందర్ రెడ్డి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా పాలనలో భాగంగా గత సంవత్సరం జనవరి నెల 22వ తారీకు కడారి గూడెంలో నిర్వహించిన గ్రామసభకు హాజరైన కలెక్టర్ కి కడారి గూడెం చెరువు ఆక్రమణకు గురవుతుందని గ్రామ ప్రజలు అందజేసిన విజ్ఞప్తి పత్రం అంద చేయగా దీనిపై కలెక్టర్ సంతకం చేసి విచారణ చేయాలని సంబంధిత అధికారులు ఎమ్మార్వో కి కిందిస్థాయి అధికారులకు ఆదేశించినప్పటికీ ఇప్పటికీ దానిపై ఎటువంటి చర్య తీసుకోకుండా అధికార పార్టీ నాయకుల ప్రలోభాలకు పాటుపడుతూ అధికారులు పనిచేస్తున్నారని మహేందర్ రెడ్డి ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు ఈ విషయంపై చర్య తీసుకోకపోతే గ్రామస్తులు అందరితో కలిసి నిరాహార దీక్షకు సిద్ధమవుతామని నిరసన తెలిపి అధికారుల కళ్ళు తెరిచే విధంగా చేస్తామని మహేందర్ రెడ్డి అధికారులకు మరియు ప్రభుత్వానికి హెచ్చరిక పంపారు. అధికార పార్టీ నాయకులకు వంత పాడుతున్న అధికారులు తమ విధానం మార్చుకోకపోతే అన్ని రకాలుగా మా దగ్గర ఉన్న ఆధారాలు చూపి మీరు ఏరేకమైన పని చేస్తున్నారో బయట పెడతామని కూడా మహేందర్ రెడ్డి అన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, బెన్ షాలోమ్**



**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి) :** ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సమస్యలను వేగవంతం గా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, బెన్ షాలోమ్ అన్నారు. సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను అదనపు కలెక్టర్ లు స్వీకరించి వారి సమస్య లను తెలుసుకున్నారు. అనంతరం అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. సమస్య లను పరిష్కరించే క్రమం లో దరఖాస్తుదారులకు సమాచారం అందించాలన్నారు. అనంతరం గురుకులాల, వివిధ సొసైటీల రెసిడెన్షియల్ పాఠశాలలో బ్యాక్ లాగ్, కొత్త అడ్మిషన్ లకు సంబందించిన అర్హత పరీక్ష పోస్టర్ ని అదనపు కలెక్టర్ లు ఆవిష్కరించారు. సోమవారం నాటి గ్రీవెన్స్ కార్యక్రమానికి 31 దరఖాస్తు లు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఆర్డీవో లు, డిఆర్డీఓ, కలెక్టరెట్ ఏఓ, అన్ని శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# యాప్ ద్వారా యూరియా అమ్మకం అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 29 ( ప్రజాజ్యోతి) :** జనగాం మండలంలోని పి.ఏ.సి.ఎస్ కేంద్రాలు, ఓబులకేశపూర్ గ్రామంలో ఉన్న యూరియా సరఫరా పాయింట్లలో యూరియా ఎరువుల లభ్యత, పంపిణీ పరిస్థితిని సోమవారం అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. యూరియా నిల్వలు, సరఫరా విధానం, రైతులకు పంపిణీ ప్రక్రియ, స్టాక్ రిజిస్టర్ల నిర్వహణ, డిమాండ్%--%సరఫరా సమతుల్యత వంటి అంశాలను అదనపు కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ యూరియా బుకింగ్ ను గూగుల్ ప్లే స్టోర్ లో లేటెస్ట్ వర్షన్ లో అందుబాటులో ఉన్న ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని దీని ద్వారా రైతులు జిల్లాలోని ఏ షాప్ లో అయిన యూరియా ను బుక్ చేసుకొని కొనుగోలు చేసుకోవచ్చన్నారు. ఈ యాప్ ద్వారా జరుగుతున్న అమ్మకాలను అదనపు కలెక్టర్ పరిశీలించి యాప్ మీద రైతులు, డీలర్స్ అభిప్రాయాలని అడిగి తెలుసుకున్నారు. బుకింగ్ ఐడిని రైతులు తప్పక డీలర్ కు చూపించాలని అందులో వారు బుక్ చేసుకున్న సంచుల సంఖ్య ఆధారంగా షాప్ యజమానులు యూరియాని అందించాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సమయంలో యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే యూరియా పంపిణీలో ఎలాంటి అక్రమాలు జరగకుండా వ్యవసాయ అధికారులు పర్యవేక్షణ పెంచాలని, ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే ఎరువులు పంపిణీ చేయాలని సూచించారు. వ్యవసాయ సీజన్లో యూరియా సరఫరా అత్యంత కీలకమని రైతుల అవసరాలను ద ృష్టిలో ఉంచుకొని సరిపడా నిల్వలు ఉంచాలని సరఫరా వ్యవస్థ పారదర్శకంగా ఉండేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఏ.ఓ, ఎం.ఏ.ఓ, పీ.ఏ.సి.ఎస్ సిబ్బంది, సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# నేడు ముక్కోటి ఏకాదశి రామాలయం లో ప్రత్యేక పూజ కార్యక్రమాలు



**ఏటూర్ నాగారం డిసెంబర్ 29 ప్రజా జ్యోతి :** ఏటూరు నాగారం లోని రామాలయంలో నేడు ముక్కోటి ఏకాదశి సందరరేగా రామాలయంలో మామిడి తోరణాల అలంకరణ స్వామి వారి పీఠం అలంకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమాలకు రామాలయాన్ని ముస్తాబు చేశారు. నేడు ఉదయం 5:30 కు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయని అర్చకులు ఎల్లాప్రగడ నాగేశ్వరరావు శర్మ తెలిపారు. ఉత్తర ద్వారా దర్శనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ చైర్మన్ అలవాల శ్రీనివాస్ తెలిపారు. ఉదయం నుంచి వెళ్లి ప్రత్యేక పూజ కార్యక్రమాలతో పాటు భక్తులకు తీర్థప్రసాదాలను వితరణ కార్యక్రమం కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు.

# గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనులకు శ్రీకారం

**ఆలయాల పరిశుభ్రత, చెరువు కట్ట అభివృద్ధి, ఉచిత పశు వైద్య సేవలతో సమగ్ర గ్రామాభివృద్ధి కార్యక్రమాలు**



**వర్ధన్నపేట డిసెంబర్ 29, ప్రజా జ్యోతి :**గ్రామాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో నల్లబెల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ ఆధ్వర్యంలో పలు అభివ ృద్ధి కార్యక్రమాలకు సోమవారం శ్రీకారం చుట్టారు. సమగ్ర గ్రామాభివ ృద్ధి దిశగా ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమాలలో భాగంగా గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన ముళ్లపదలను తొలగించి పరిశుభ్రత పనులు నిర్వహించారు. అలాగే గ్రామంలోని ఇతర పురాతన ఆలయాల్లో కూడా ఆలయాభివృద్ధి కోసం శుభ్రత కార్యక్రమాలు ప్రారంభించారు. అదేవిధంగా గ్రామ చెరువు కట్టపై ప్రయాణికులకు ఇబ్బందిగా మారిన ముళ్లపదలను తొలగించి రహదారిని సురక్షితంగా మార్చారు.ఇదే సమయంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో గొర్లకు నటల నివారణ కోసం ఉచిత మందుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా పశుపోషకులకు గణనీయమైన మేలు చేకూరుతుందని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మేకల దేవేందర్, వార్డు సభ్యులు బిర్రు సబిత చంద్రయ్య, వెటర్నరీ హాస్పిటల్ డాక్టర్ విజయేందర్ పాల్గొన్నారు. అలాగే కుల సంఘ పెద్దలు గొల్లపల్లి యాదగిరి, పోలసాని దేవేందర్రావు, మరిపట్ల బాబు, కురుమ సంఘం అధ్యక్షులు కొన్నీ లింగం, బొజ్జ క ృష?మూర్తి, తక్కలపల్లి శ్రీకాంత్ రావు, బిర్రు యాకయ్య, బోడపట్ల కొమురయ్య, రాజు రి గట్టయ్య, బొజ్జ నాగయ్య, బొమ్మెర శ్రీనివాస్, గజ్జల వేణు, గజ్జల దేవేందర్, బిర్రు రాములు, బిర్రు చంద్రయ్య, జర కుమారస్వామి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.గ్రామాభివ ృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ ఈ సందరరేగా తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అభివ ృద్ధి కార్యక్రమాలు చేపట్టి నల్లబెల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఆమె స్పష్టం చేశారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కి శుభాకాంక్షలు

**తెలిపిన వాలీబాల్ అసోసియేషన్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్కాల యాదిరెడ్డి**

**రఘునాథపల్లి, డిసెంబర్ 29( ప్రజాజ్యోతి):** రఘునాథపల్లి గ్రామ నూతన సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి గా గెలిపొందిన బొల్లం ఉమారాణి రాజీవ్ లకు,సోమవారం వారి నివసంలో లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు, జనగామ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి,వాలీబాల్ జాతీయ స్థాయి క్రీడాకారుడు మర్కాల యాదిరెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపిన.అనంతరం వారు మాట్లాడుతూ... గ్రామ అభివ ృద్ధికి సహకరించాలని యువతకు క్రీడల పట్ల ఆసక్తి కలిగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. రఘునాథపల్లి లోని శ్రీ మహాదేవ స్వామి ఆలయానికి ఆర్ వి ఎస్ కాంప్లెక్స్ వద్ద నుండి సీసీ రోడ్డు పోసి అభివ ృద్ధికి పాటుపడాలని కోరారు.అందుకుగాను వాలీబాల్ అసోసియేషన్ నుండి, రఘునాథపల్లి లైన్స్ క్లబ్ నుండి గాని, మా తండ్రి గారైన కీర్తిశేషులు మర్కాల ముకుందా రెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ నుండి సహాయ సహకారాలు అందిస్తానని యాదిరెడ్డి తెలిపారు.



# గురుకుల ఉమ్మడి ప్రవేశ పరీక్ష గోడ పత్రిక ఆవిష్కరణ

**జిల్లా ఇన్ఛార్జి కలెక్టర్ పి.పింకేష్ కుమార్**

**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి) :** గురుకుల పాఠశాలలకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష ప్రకటనకు సంబంధించిన పోస్టర్, కరపత్రాలను అదనపు కలెక్టర్ పి.పింకేష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎస్సీ,ఎస్టీ,బీసీ, జనరల్ గురుకులాల్లో ప్రభుత్వం ప్రకటించిన అన్ని సీట్లు భర్తీ అయ్యేలా ఎక్కువ మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకునే విధంగా గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చొరవ తీసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన అందరూ విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో 5వ తరగతిలో ప్రవేశాల కోసం ఆసక్తి కలిగిన విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల్లో 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు మిగిలిపోయిన ఖాళీలలో ప్రవేశాల కోసం ఆసక్తి కలిగిన విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తుంది. ఎస్సీ గురుకులంలోని రుక్మాపూర్ సైనిక్ స్కూల్(బాలురు), జగద్గిరిగుట్ట సైనిక్ స్కూల్ (బాలికలు), మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్ లో 6వ తరగతిలో ప్రవేశాల కోసం ఆసక్తి కలిగిన విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తుంది. పైన పేర్కొన్న అన్ని ప్రవేశ పరీక్షలకు ఆసక్తి కలిగిన విద్యార్థులు మీ యొక్క దరఖాస్తుని %ట్టజూం:7/ౖఎ.ఎౖఠ.ౖశఇ.అఅ% ద్వారా ఆన్లైన్లో మాత్రమే సమర్పించాలి. పైన పేర్కొన్న అన్ని ప్రవేశ పరీక్షలకు దరఖాస్తు రుసుము : రూ.100. దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ : 21.01.2026 అన్ని పరీక్షలకు పరీక్ష నిర్వహణ తేదీ 22.02.2026. దరఖాస్తు చేసుకొనుటకు కావలసినవి, కులము సర్టిఫికెటు నెంబరు, ఆదాయము సర్టిఫికెటు నెంబరు .ఆధార్ కార్డు నెంబరు .బర్త్ సర్టిఫికేట్ .విద్యార్థి ఫోటో. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పి.బెన్ షాలోమ్, డీఎస్ఈ డివో డా.విక్రమ్, అసిస్టెంట్ బిసిడిఓ రవీందర్, బీసీ వెల్ఫేర్ డిసిఓ ఎ.శ్రీనివాస్, జనగామ జిల్లా సాంఘిక సంక్షేమ గురుకులాల డిసిఓ పి.శ్రీనివాసరావు, జనగామ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రవీందర్, జనగామ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆర్ట్ టీచర్ వేణుమాధవ్, జూనియర్ అసిస్టెంట్ అజయ్ పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి పీసా మహోత్సవంలో ఐటిడిఏ

**ఏటూరునాగారం బృందం**

**పీఓ చిత్ర మిశ్రా**

**ఏటూర్ నాగారం డిసెంబర్ 29 ప్రజా జ్యోతి :** జాతీయ స్థాయిలో 23.24న నిర్వహించిన పీసా మహోత్సవం లో ఐటిడిఏ నుండి 19 మంది పాల్గొన్నారు. ఇందులో ఉప్పెన్న బేరలు టీం 15 మంది 5 గురు సర్పంచ్ లు పాల్గొన్నారు. 1, పూసూర్ సర్పంచ్ దబ్బకట్ల సుమన్ , 2, రాజన్న పేట సర్పంచ్ పోడెం నర్సింగరావు, 3, చిన్నబోయినపల్లి సర్పంచ్ నాగార్జున, 4, ఊరట్టం సర్పంచ్ కొమురం శైలజ, 5, రాయినిగూడెం సర్పంచ్ ఈసం సునీత పాల్గొన్నారు. గౌరవ సర్పంచ్ లకు పీసా చట్టం లోని 10 అంశాలపై అరకు, పాడేరు ఏజెన్సీ ప్రాంతాలలో గ్రామ సభలు నిర్వహించడం జరిగిందన్నారు. 1, గ్రామ సభలు బలోపేతం, 2, భూ సేకరణ, పరాయికరణ, 3, అటవీ ఉత్పత్తులు, 4, చిన్న తరహా ఖనిజాలు, 5, వడ్డీ వ్యాపార నియంత్రన చట్టం, 6, మైనర్ వాటర్ బాడీస్, 7, సామాజిక వనరులు, 8, వివాద పరిష్కార పద్ధతులు, 9, భారత రాజ్యాంగ చట్టాలు, 10, మత్తు పదార్థాలు నియంత్రణ లాంటి అంశాలపై గ్రామ సభలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ మహోత్సవం లో పాల్గొన్న ఉప్పెన్న బేరలు సభ్యులకు ధ్రువీకరణ పత్రాలు, మెమోటో బహుకరించారు. ఈ కార్యక్రమం లో పీసా కోఆర్డినేటర్ కొముర్రం ప్రభాకర్ 14 మంది పీసా మొబైలైజర్లు అల్లెం నవీన్, జోగ నరేంద్ర, ఇర్ప రాజు, పాయం రాకేష్ పాల్గొన్నారు.



# పార్టీలకు అతీతంగా ప్రతి పేదవారికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన వాళ్లందరికీ అందజేస్తున్నాం



**వర్ధన్నపేట,డిసెంబర్ 29, ప్రజా జ్యోతి:** ఇందిరమ్మ రాజ్యం ప్రజాపాలనలో అందరూ సుభిక్షంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ఎమ్మెల్యే నాగరాజు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి అన్నారు. సోమవారం నియోజకవర్గ కేంద్రంలో మాట్లాడుతూ,ముందుగా నూతన సర్పంచులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాజకీయాలకు అతీతంగా, ప్రతి పేదవారికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన అందరికీ అందజేస్తున్నామని తెలిపారు.అందుకనే జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీపై నమ్మకాన్ని ఉంచి మెజారిటీ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ మరియు వార్డు సభ్యులను గెలిపించారని పేర్కొన్నారు. ఇదే పట్టుదలతో రాబోయే మున్సిపాలిటీ, జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు క్రమశిక్షణతో ఉండి పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# పల్లా వ్యాఖ్యలపై మండిపడ్డ కాంగ్రెస్ నేతలు

**కొమురవెల్లి దేవస్థాన ఉత్సవ కమిటీ చైర్మన్ గంగం నర్సింహా రెడ్డి**



**తరిగొప్పుల డిసెంబర్ 29 ప్రజాజ్యోతి :** జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే గౌరవ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా జనగామ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈరోజు ముఖ్య నాయకులు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ, జనగామ ఏఎంసీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, కొమరవెల్లి దేవస్థాన ఉత్సవ కమిటీ చైర్మన్ గంగం నరసింహారెడ్డి తదితరులు పాల్గొని మాట్లాడారు. వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత జనగామ నియోజకవర్గంలో అభివృద్ధి వేగంగా సాగుతుంటే, గత ప్రభుత్వంలో అధికారంలో ఉన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి మాత్రం నియోజకవర్గానికి ఏమి చేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వ హయాంలో అక్రమాలు, అవినీతి, కబ్జాలు బీఆర్ఎస్ నాయకుల చేతిలో జరిగాయని విమర్శించారు. ఒక్క డబుల్ బెడ్రూమ్ ఇల్లు కూడా పూర్తి చేయలేని వారు ఇప్పుడు కాంగ్రెస్ నాయకులపై విమర్శలు చేయడం హాస్యాస్పదమని అన్నారు.పల్లా రాజేశ్వర్ రెడ్డి నిజంగా ధైర్యం ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలోకి రావాలని, అప్పుడు ఎవరి బలం ఏంటో ప్రజలే నిర్ణయిస్తారని కాంగ్రెస్ నేతలు సవాల్ విసిరారు. ఈసారి డబ్బుల పంపిణీ లేకుండా నిజాయితీగా ఎన్నికల్లో పోటీ చేస్తే గెలిచిన పక్షంలో తమ నాయకులు రాజకీయ సన్యాసం తీసుకుంటారని కూడా ప్రకటించారు.మొన్న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ అయిన కాంగ్రెస్కు ఎక్కువ మంది సర్పంచులు గెలిచినా, బీఆర్ఎస్ మాత్రం అబద్ధపు ప్రచారాలు చేస్తోందని ఆరోపించారు. దొంగ సంతకాలతో సర్పంచ్ ఫోరంల పేర్లు చూపుతూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలను తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా కొమరవెల్లి దేవస్థాన ఉత్సవ కమిటీ చైర్మన్ గంగం నర్సింహా రెడ్డి మాట్లాడుతూ,"జనగామ నియోజకవర్గంలో ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తోందని, ప్రజలకు మేలు చేసే పాలన కొనసాగుతుందని అన్నారు. ఇలాంటి సమయంలో ప్రతిపక్ష ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వ్యక్తిగత దూషణలకు దిగడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. ప్రజలు కోరేది అభివృద్ధి, సంక్షేమం మాత్రమే కానీ రాజకీయ విషప్రచారం కాదని స్పష్టం చేశారు. జనగామ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, సరైన సమయంలో తగిన తీర్పు ఇస్తారని తెలిపారు."ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాలరాజు గౌడ్, తరిగొప్పుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వాగలబోయిన యాదగిరి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిరా, సర్పంచులు, ఏఎంసీ డైరెక్టర్లు, జిల్లా, మండల, గ్రామ స్థాయి కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

# అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో 44వ రాష్ట్ర మహాసభల గోడపత్రికలు ఆవిష్కరణ



**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 29 ( ప్రజాజ్యోతి) :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జనగామ ఆధ్వర్యంలో 44వ రాష్ట్ర మహాసభల గోడపత్రికలు సోమవారం జనగామలో ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కన్వీనర్ గుంటపల్లి కార్తీక్ పాల్గొని మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఉన్న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ యొక్క తెలంగాణ ప్రాంత రాష్ట్ర మహాసభలు జనవరి 3, 4, 5 శంషాబాద్ లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ రాష్ట్ర మహాసభల్లో విద్యార్థుల సమస్యల మీద, రాష్ట్ర స్థితిగతుల మీద తీర్మానాలు ప్రవేశపెట్టి విద్యార్థి నాయకులు ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ మహాసభలను రాష్ట్ర నలుమూలల నుంచి విద్యార్థి పరిషత్ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సాయి, ఏబీవీపీ నగర కార్యదర్శి సాయి, ఏబీవీపీ జిల్లా నాయకులు మహేందర్, కనక రాజు తదితరులు, పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యానభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలి

**- సర్పంచ్ చీదురు శంకర్**



**పర్వతగిరి, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)**: విద్యాను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలి అని స్థానిక సర్పంచ్ చిదురు శంకర్ అన్నారు. పర్వతగిరి మండల కేంద్రంలో జిల్లా ఉన్నత పాఠశాల ఆవరణంలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం పి. యు. మేనేజర్ హిమవర్షిని నిర్వహణలో గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారి సహకారంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవీన్ కుమార్ అధ్యక్షతన10 వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందించారు. ఈ సందరరేగా స్థానిక గ్రామ సర్పంచ్ శంకర్ మాట్లాడుతూ విద్యార్థుల దశ చాలా కీలకమైనది విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను ఎదగాలని విద్యార్థులు బాల కార్మికుడిగా ఉండకూడదని బాలలు 14 సంవత్సరాల నుంచి 18సంవత్సరాలలోఉన్నటువంటి పిల్లలు ప్రమాదకరమైనటువంటి పనులైన యంత్రాల దగ్గర ,అధిక బరువు మోయకూడదు, పదునైన పనిముట్లతో పనులు చేయరాదని సూచించారు. మోహన్ రావు ఏ ఎస్ ఐ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో తల్లిదండ్రులు దిగుబడి సాధించడం కొరకై రసాయన ఎరువులు, పురుగు మందులు వాడడం వల్ల పర్యావరణానికి వీణశనానికి గురవుతుంది. కావున విద్యార్థులు అందరూ కూడా తమ తమ తల్లిదండ్రులకు ఈ పర్యావరణ కాపాడే ఉద్దేశంతో సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అవలంబించి నాణ్యమైన దిగుబడులను సాధించే విధంగా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే బాధ్యత విద్యార్థులకు ఉందని సూచించారు. ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ అక్కల రమేష్ మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా కీలకమైనది విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిగమించి తల్లిదండ్రుల యొక్క ఆశయంలను అమలు పరిచే విధంగా ప్రతి విద్యార్థి శ్రద్ధతో విద్యను అభ్యసించి పర్యావరణాన్ని కాపాడుకునే దిశగా ప్రయాణం సాగించాలని అన్నారు.అంతే కాకుండా బాల్యవివాహాలు నిర్మూలించడం కోసం విద్యార్థినిలు ప్రతి ఒక్కరు కూడా తల్లిదండ్రులకు అవగాహన కల్పించే విధంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం , ప్రజ్వల్ సంస్థ సీనియర్ సామాజిక కార్యకర్త యకయ్య, స్కైలాబ్ బాబు , అనిల్ సుజాత, మౌనిక, కోమల తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నిక ఏదైనా విజయం కాంగ్రెస్ పార్టీదే

**బీ ఆర్ ఎస్ సోషల్ మీడియా అసత్య ప్రచారాలను మానుకోవాలీ -ఈదులకంటి రవీందర్ రెడ్డ**



**రాయపర్తి డిసెంబర్ 29 ప్రజా జ్యోతి**: పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీధీ మూడవ స్థానంపాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు సోమవారంమహబూబ్ నగర్,బంధన్ పల్లి, కొత్తూర్ గ్రామాలలోమహబూబ్నగర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పెండ్లి మొగిలి,బదనపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు బాసాటీ కిషన్,మరియు కొత్తూరు గ్రామపార్టీ అధ్యక్షుడు కందికట్ల యాకయ్య ల ఆధ్వర్యంలోనూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు,సన్మానం చేసి,శుభాకాంక్షలు తెలిపి,త్వరలో రాబోయే ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికలకు కాంగ్రెస్ కార్యకర్తలనూ న వ మా య ం త్త ం చే ని న రా య ం వ ర్తి మ ం ం డ ల కా ం గ్రె న్ పార్టీఅధ్యక్షుడుఈదులకంటి రవీందర్ రెడ్డి.ఈ సందరరేగా మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూఎన్నిక ఏదైనా విజయం కాంగ్రెస్ పార్టీదే అని మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాల పైన ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని అందుకు సర్పంచ్ ఎన్నికల ఫలితాలు ప్రత్యక్ష సాక్షాలుగా నిలిచాయి అన్నారు.సర్పంచ్ ఎన్నికలపై ఎర్రబెల్లి దయాకర్ రావు,బీఆర్ఎస్ సోషల్ మీడియా బూటకపు ప్రచారాలు మానుకోవాలని,పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మూడో స్థానంలో నిలిచిందన్న విషయాన్ని మర్చిపోద్దని హెచ్చరించారు.రాబోయే ఎంపీటీసీ జెడ్పిటిసి స్థానాలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోబ్లాక్ అధ్యక్షుడు హమ్య నాయక్, వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ క ృష్ణారెడ్డి,మరియు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు లయన్స్ క్లబ్ కు గ్లోబల్ సర్వీసెస్ సర్వీస్ అవార్డు

**- బెస్ట్ సెక్రెటరీ అవార్డు అందుకున్న లయన్ చుంచు రమేష్**




**ములుగు,డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)**: లయన్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 320ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డు నైట్ కార్యక్రమం శాయంపేట లయన్స్ భవనంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. 2024-25 సంవత్సరంలో చేసిన సేవలను గుర్తించి ములుగు లయన్స్ క్లబ్ కు గ్లోబల్ సర్వీస్ ఆక్టివిటీ అవార్డుతోపాటు బెస్ట్ సెక్రటరీగా లయన్ చుంచు రమేష్,బెస్ట్ కోశాధికారిగా సానికొమ్ము రవీందర్ రెడ్డికి రావడం జరిగింది.లయన్ కుందూరు వెంకట్ రెడ్డి డిస్ట్రిక్ట్ గవర్నర్ 2024 25 ప్రస్తుత గవర్నర్ చంద్రశేఖర ఆర్య,ఎఫ్ విడిజి,ఎస్ వి డిజి,పిడిజి పలువురు జిల్లా లయన్స్ నాయకుల చేతులమీదుగా అవార్డును అందుకోవడం పాటు సన్మానించడం జరిగింది.ఈ సందరరేగా డిస్టిక్ గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య,కుందూరు వెంకట్ రెడ్డి(2024-25) డిస్ట్రిక్ట్ గవర్నర్ మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతాలలో ములుగు లయన్స్ క్లబ్ సభ్యులు వివిధ రకాల సేవా కార్యక్రమాలతో పాటు అవగాహన సదస్సులు బ్లడ్ క్యాంపులు హెల్త్ క్యాంపులు అవసరార్థులను ఆదుకోవడం లో ముందుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ (2024-25) లయన్ మెరుగు రమేష్, సెక్రటరీ లయన్ చుంచు రమేష్,జిల్లా చైర్పర్సన్ కొండి సాంబశివ కార్యక్రమంలో పాల్గొని అవార్డులు అందుకున్నారు.

## నిమ్మల ఐలమ్మ ను పరామర్శించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి డిసెంబర్ 29 ప్రజాజ్యోతి**:వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పెరికేడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మల మల్లయ్య భార్య నిమ్మల ఐలమ్మ అనారోగ్యంతో హైదరాబాద్ యశోద హాస్పిటల్ (సికింద్రాబాద్) లో చికిత్స పొందుతున్న సందర్భంగా వారిని హాస్పిటల్లో పరామర్శించి మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి గజావెల్లి ప్రసాద్, గ్రామ పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారూ.

# పుట్టగొడుగుల శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**ఏటూర్ నాగారం డిసెంబర్ 29 ప్రజా జ్యోతి** : పుట్టగొడుగులజిశిక్షణ కార్యక్రమంను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ములుగు డి ఆర్ డి ఓ శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూగ్రామీణ ప్రాంతంలో కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి ప్రతి ఒక కుటుం బాన్ని ఆర్థికంగా అభివ ృద్ధి చెందే లక్ష్యంలో భాగంగా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.ఉపాధి హామీ లో పనిచేసిన టువంటి కుటుంబాలు సంబంధించి ప్రతిరోజు వారికి ఆదాయం రావటం కోసం పుట్టగొడుగుల పెంపకం ట్రైనింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడమైనది యువతి యువకులు ఈ పుట్టగొడుగుల పెంపకం కార్యక్రమంలో హాజరయ్యి సద్వినియోగం చేసుకుంటారని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నది ఇట్టి శిక్షణ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరు కావలసిందిగా డిఆర్డిఓ తెలిపారుగ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఎస్బిఐ హసనపర్తి వారి సహకారంతో ఏటూరు నాగారం మండలం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు పుట్టగొడుగులు పెంపకం పై ట్రైనింగు ఇవ్వడం జరుగును.10రోజులోశిక్షణకార్యక్రమం ఇవ్వడం జరుగు తుంది. 02/01/2026 %శీ% 10/01/2026 10 రోజులు ఉపాధి హామీ పథకంలో జాబు కార్డు కలిగి 60 నుండి 100 రోజులు పని దినములు చేసి ఉన్నారు అర్హులు, చదవడం రాయడం వచ్చి ఉండాలి.100 రోజుల పుస్తకం.ఆధార్ కార్డుబ్యాంక్ పాస్ పుస్తకం.ఒక పాస్ ఫోటో .ఉపాధి హామీ పని చేసిన జాబ్ కార్డు లబ్ధిదారులు అయి ఉండాలిపురుషులు ,18 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాలు వయసు వారు అర్హులు ట్రైనింగ్ లో భోజనం సదుపాయం ఏర్పాటు చేయడం జరుగును.ట్రైనింగ్ కు హాజరైన వారికి దిన సరి వేతనం చెల్లించడం జరుగును.ట్రైనింగ్ కు సంబంధించి సర్టిఫికెట్ అందజేయడం జరుగునుపుట్టగొడుగుల శిక్షణ కార్యక్రమంలో వారికి పూర్తిస్థాయిలో శిక్షణను ఇవ్వడం జరుగును వారు స్వయంగా అభివ ృద్ధి చెందే విధంగా వారికి పూర్తిస్థాయిలో శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరుగును.ఆసక్తి కలిగిన లబ్ధిదారులందరూ అందరూ కూడా ట్రైనింగ్ కు హాజరు కాగలరు .ఇట్టి శిక్షణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు కూడా ఉపయోగించుకోవాలని డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు తెలిపారు.

# నేడే రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలు ప్రారంభం

**- హాజరు కానున్న ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు**



**పర్వతగిరి, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)**:రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలు నేడే పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలో పల్లవి మోడల్ స్కూల్ లో ప్రారంభం కానున్నట్లు పాఠశాల యాజమాన్యం ఒక ప్రకటన లో తెలిపారు. ఉదయం 10గంటలకు పాఠశాల ఆవరణలో రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు ప్రారంభిం చడంతో పోటీలు మొదలవుతాయని పాఠశాల యాజమాన్యం తెలిపారు. పోటీలో ఎంపికైన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఆడుతారని తెలిపారు.

# కేవీపీస్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా జిల్లా సహాయక కార్యదర్శిగా మండల నాయకుల నియామకం

**- కేవీపీస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు, రాష్ట్ర నాయకులు మంద సంపత్ సమక్షంలో నియామకం**

**- పాల్గొన్న జిల్లా కేవీపీస్ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు**

**పలిమెల డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలం పంకెన గ్రామానికి చెందిన పాగె పొట్టయ్య ను, పాగె సంతోష్ లను జిల్లా కేంద్రంలో కారల్ మార్క్స్ కాలనీలోని శ్రామిక భవన్ లో జరిగిన కేవీపీస్ జిల్లా స్థాయి సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులుగా, సహాయ కార్యదర్శిగా నియమించబడ్డారు. తెలంగాణ రాష్ట్ర కేవీపీస్ ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ ఆధ్వర్యం లో జిల్లా కేంద్రంలో కారల్ మార్క్స్ కాలనీలోని శ్రామిక భవన్ లో జరిగిన కేవీపీస్ జిల్లా స్థాయి సమావేశంలో పంకెన గ్రామానికి చెందిన పాగె పొట్టయ్య ను కెవిబిఎస్ జిల్లా ఉపాధ్యక్షులుగా, పాగె సంతోష్ ను కెవిపిఎస్ జిల్లా సహాయక కార్యదర్శిగా నియమించబడ్డారు. ఇట్టి సమావేశానికి జిల్లాలోని కెవిపిఎస్ నాయకులు మరియు వివిధ ప్రజా సంఘాల నాయకులు హాజరయ్యారు. వీరందరి సమక్షంలో మరియు కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు మంద సంపత్ సమక్షంలో నియమించారు. ఈ సందరరేగా ఇటీవలే స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన కేవీపీస్ నాయకులను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్మానించారు. ఈ సందరరేగా జిల్లా కమిటీలో ఎన్నికైనా పాగె పొట్టయ్య, సంతోష్ మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలో సంఘము బలోపేతం కోసం కృషి చేస్తామని అన్నారు. జిల్లాలో ఉన్న సమస్యలపై, కుల వివక్షత పై పోరాడుతామని అన్నారు. ఈ



సంఘంలో రాజకీయ పార్టీలకు అతీతంగా కులాలకు అతీతంగా చేరవచ్చని అన్నారు. కుల నిర్మూలన ఈ సంఘం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ సమాజంలో ఎవరు ఎక్కువ, తక్కువ కాదని చట్టం ముందు అందరి సమానులేనని, మహనీయులు, భారత రాజ్యాంగం అందించిన జ్ఞానంతో ప్రజలను చైతన్య పరచవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు, పలు సంఘాల అధ్యక్షులు, ప్రజలు పాల్గొన్నారు.

# బొడామాణిక్యం తండా గ్రామ పంచాయతీ జనరల్ బాడీ మీటింగ్

**పలు అభివృద్ధి కార్యక్రమాలకు తీర్మానాలు**

**చెన్నారావుపేట డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి):** చెన్నారావుపేట మండలం మాణిక్యం తండా గ్రామ పంచాయతీ మొదటి సాధారణ సమావేశం గ్రామ సర్పంచ్ భూక్య ఉమా మోహన్ నాయక్ ఆధ్వర్యంలో జరిగినది.. ఈ కార్యక్రమానికి హాజరైన సర్పంచ్ పలు అభివ ృద్ధి కార్యక్రమాలకు గ్రామ పాలకవర్గం సహకారంతో తీర్మానాలను ఆమోదించారు ..గ్రామంలో వీధిలైట్ల ఏర్పాటు మోటార్ల రిపేర్లు గ్రామంలో నెలకొన్న పారిశుద్ధ పనులు పెండింగ్లో ఉన్న ఆటో ట్రాలీ మరియు త్రాగునీరు సమస్యలను త్వరలోనే త్వరితగతిన పూర్తి చేస్తామని గ్రామ సర్పంచ్ భూక్య ఉమా మోహన్ నాయక్ తెలిపారు ...ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సునీత వీరన్న నాయక్ ,వార్డు వార్డు సభ్యులు బోడ లలిత, అమ్మి రవీందర్



,బోడమంగ, రాజు, ఏకాంబరం, పంచాయతీ కార్యదర్శి రంజిత్ గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓడేడు వంతెన నిర్మాణం ప్రజల కలయేన ప్రయాణికుల అవస్థలు పడుతున్న పట్టించుకోని పాలకు లు

**–సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కమిటీ సభ్యులు మారపల్లి మల్లేష్,వీసీకే పార్టీ రాష్ట్ర యూత్ అధ్యక్షులు అంబాలా అనిల్ కుమార్‌లి**

**టేకుమట్ల తహసిల్దార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది వారు మాట్లాడుతూ...**





టేకుమట్ల మండలం కలికోట,ముత్తారం మండలం ఓడేడు గ్రామాల మధ్యలో ఉన్న అంతర్ జిల్లా వంతెన నిర్మాణంపూర్తి చెయాలనీ టేకుమట్ల తహసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కమిటీ సభ్యులు మారపల్లి మల్లేష్,విసీకే పార్టీ రాష్ట్ర యూత్ అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్ధాంతరంగా నిలిచిపోయిన వంతెన ను సోమవారం పరిశీలించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు8సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వం 47 కోట్ల అంచనాతోప్రారంభించిన వంతెన పనులు నేటికీ పూర్తికాక పోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు.గత సంవత్సరం అట్టి టెండర్ రద్దుచేసి,మళ్ళీ నూతన టెండర్ సుమారు 60 కోట్ల రూపాయలతో చేసిన, టెండర్ దక్కించుకున్న సదరు సంస్థ ఇప్పటి వరకు పనులుమొదలు పెట్టకపోవడం సరైంది కాదని,పాలకుల,కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగా హనుమకొండ వరకాల,గోదావరిఖని, పెద్దపల్లి,మంచిర్యాల కు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,సుమారు80కిలోమీటర్లుప్రయాణంచేసిగమ్యాన్నిచేరుకోవాల్సినపరిస్థితిదాపూరించిందని,మానేరులో ద్విచక్ర వాహనదారులు నెట్టుకుంటూ,ప్రయాణికులు కాలి నడకన నడుస్తూఅనేకఇబ్బందులు పడుతున్నారని కనీసం మట్టి రోడ్డు ఏర్పాటు చేసే వారు లేరు అని అన్నారు.ఇప్పటికైనా మంత్రి శ్రీధర్ బాబు, శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు, కాంట్రాక్టర్ లు స్పందించి వంతెన నిర్మాణం పూర్తి చేసే విధంగా,అలాగే తాత్కాలిక మట్టి రోడ్ ఏర్పాటుచేసిప్రయాణికుల బాధలుతీర్చాలని డిమాండ్ చేశారు.వారి వెంట సిపిఐ ఎంఎల్ మండల కార్యదర్శి అంబాల అశ్వద్ధామ,సిపిఐ ఎంఎల్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**ప్రజావాణి కి 167 అర్జీలను ప్రజలు అందజేశారు**

**అర్జీలను స్వీకరించిన కలెక్టర్ స్నేహ శబరీష్**



**హనుమకొండ డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి):**హనుమకొండ జిల్లా ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు అర్జీలను అందజేశారు. ప్రజలు అందజేసిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు పరిష్కార చర్యలు చేపట్టాలని కలెక్టర్ అక్కడికక్కడే ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 167 అర్జీలను ప్రజలు అందజేశారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సంబంధిత శాఖల అధికారులు పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై. వి. గణేష్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి మండలంలో గ్రామాల దుస్థితి

**మౌలిక వసతుల లేమితో అల్లాడుతున్న గ్రామాలు**

**ఎల్కతుర్తి డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి):**ఎల్కతుర్తి మండలంలోని పలు



గ్రామాల్లో మౌలిక వసతుల లోపం గ్రామస్తుల జీవనాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది ముఖ్యంగా మురికి కాలువల సమస్య ప్రతి గ్రామంలోనూ తారస్థాయికి చేరింది. కాలువలను శుభ్రం చేయకపోవడం చాలా ప్రాంతాల్లో కాలువలే లేకపోవడంతో మురికి నీరు నేరుగా రోడ్లపైకి చేరి ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తోంది. మండలంలోని అనేక గ్రామాల్లో సిసి రోడ్లు పూర్తిగా దంసమై గుంతల మయంగా మారాయి. రోడ్లపై మురికి నీరు నిలిచిపోవడం ప్రవహించడం వల్ల దుర్గంధం వ్యాపించి పరిసరాలు కాలుష్యంగా మారుతున్నాయి. రోడ్లకు ఇరువైపులా చెత్తాచెదారం పేరుకుపోయి గ్రామాలు హస్తవ్యస్తంగా కనిపిస్తున్నాయి. చెత్త కుండీలు నిండిపోవడం డంపింగ్ యార్డులు నివాస ప్రాంతాలకు అతి సమీపంలో ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్ల పక్కన నియంత్రణ లేకుండా పెరిగిపోయిన చెట్లు నిలిచిపోయిన మురికి నీటి కారణంగా దోమల సమస్య తీవ్ర రూపం దాల్చింది. దోమల ప్రభావంతో జ్వరాలు ఇతర అంటు వ్యాధులు పెరుగుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిశుభ్రత లోపంతో నిత్యం అష్ట కష్టాలు పడుతున్నామని వాపోతున్నారు. అంతేకాక కొన్ని గ్రామాల్లో త్రాగునీటి సమస్య కూడా ఇప్పటికీ పూర్తిస్థాయిలో పరిష్కారం కాలేదని స్థానికులు పేర్కొంటున్నారు. గత కొన్ని నెలలుగా గ్రామాల్లో సర్పంచులు లేకపోవడంతో అభివ ృద్ధి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చేపట్టాల్సిన అభివ ృద్ధి పనులు నిలిచిపోవడంతో గ్రామాల పురోగతి అక్కడికక్కడే ఆగిపోయిందని వాపోతున్నారు. సమస్యలు ఉన్నప్పటికీ వాటిపై స్పందించే స్థాయి లేకపోవడంతో ప్రజల్లో తీవ్ర అసంత ృప్తి నెలకొంది. ఇప్పటివరకు చేపట్టిన అభివ ృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు పెండింగ్లో ఉండడంతో నిధుల కొరత ఏర్పడింది ఈ కారణంగా అనేక పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయని సమాచారం సర్పంచులు ఉన్నప్పటికీ నిధులు విడుదల కాకపోవడం వల్ల అభివ ృద్ధి కుంటుపడిందని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఇటీవల కొత్త సర్పంచులు బాధ్యతలు చేపట్టడంతో గ్రామపంచాయతీలు మళ్లీ చురుగ్గా మారుతాయి అనే ఆశ గ్రామస్తుల్లో నెలకొంది. ఇకనైనా గ్రామాల్లో అభివ ృద్ధి పనులు మొదలవుతాయి.. మురికి కాలువలు చెత్త సమస్యలు పరిష్కారం అవుతాయా.. పరిశుభ్రత మౌలిక వసతులు మెరుగుపడతాయా.. అనే ప్రశ్నలు గ్రామ ప్రజలను వెంటాడుకున్నాయి. ఇకనైనా పాలకులు ప్రజాప్రతినిధులు స్పందించి ఎల్కతుర్తి మండలంలోని గ్రామాల దుస్థితిని మార్చాలని గ్రామస్తులు కోరుతున్నారు లేకపోతే ఈ సమస్యలు మాటలకే పరిమితమవుతాయా.. అనే సందేహం ప్రజల్లో వ్యక్తం అవుతుంది.

# పోతారం పాఠశాలకు వాటర్ ఫిల్టర్ బహూకరణ



**తరిగొప్పుల డిసెంబర్ 29 ప్రజాజ్యోతి :** పోతారం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో తాగునీటి సమస్యను గుర్తించి, విద్యార్థులకు స్వఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో బొమ్మేనా క్రిష్టమూర్తి మాజి సర్పంచ్ వారి జ్ఞాపకార్థం గా వారి కుమారుడు బొమ్మన శ్రీనివాస్ పాఠశాలకు వాటర్ ఫిల్టర్‌ను బహూకరించారు. ఈ సేవా కార్యక్రమంతోపాఠశాలలో చదువుతున్న పిల్లలకు ఆరోగ్యకరమైన తాగునీరు అందుబాటులోకి వచ్చింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, "మన పాఠశాలలో చదువుతున్న పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే మంచి విద్యతో ముందుకు సాగగలరు. అందుకే వారికి స్వఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఈ వాటర్ ఫిల్టర్‌ను ఏర్పాటు చేశాం. ప్రతి విద్యార్థి ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో తన లక్ష్యాలను చేరుకోవాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతారం గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ పులి బాలయ్య గ్రామ సర్పంచ్ శ్రీ సుంకు అంజయ్య ఉప సర్పంచ్ శ్రీ బెజ్జం భవాని రవి వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొని ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు. విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తు ద ృష్ట్యా ఇలాంటి కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు.

# రాష్ట్ర స్థాయి బతుకమ్మ షార్ట్ ఫిలిం పోటీల్లో యువ డైరెక్టర్ భూక్యా సుమన్‌కు పురస్కారం




**నెక్కొండ డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన 'బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్ 2025'లో నెక్కొండ మండలం మడిపల్లి గ్రామానికి చెందిన యువ డైరెక్టర్ భూక్యా సుమన్ రాష్ట్ర స్థాయిలో సత్తా చాటారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 500 మంది దర్శకులు పాల్గొన్న ఈ పోటీల్లో సుమన్ రూపొందించిన "ప్రమీల" లఘు చిత్రం నాల్గవ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్, నిర్మాత దిల్ రాజు చేతుల మీదుగా సుమన్ అవార్డు అందుకున్నారు. స్వగ్రామమైన మడిపల్లి పేరును రాష్ట్ర స్థాయిలో నిలిపిన సుమన్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని, తమ ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని గ్రామస్థులు, మిత్రులు అభినందనలు తెలిపారు.

# జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ కి ఎంపికైన విద్యార్థులు

## ఏటూరునాగారం విద్యార్థుల ఘన విజయం




**ఏటూర్ నాగారం డిసెంబర్ 29 ప్రజా జ్యోతి :** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని లోని క్లబ్‌లో 27-12-2025 నుండి 29-12-2025 వరకు నిర్వహించిన 69వ తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్ 17 కరాటే పోటీలలో ములుగు జిల్లా ఏటూరునాగారం మండలానికి చెందిన విద్యార్థులు అదుతే ప్రతిభ కనబరిచి ఘన విజయాలు సాధించారు. ఈ పోటీలలో జడ్పీ హైస్కూల్, ఏటూరునాగారం కు చెందిన విద్యార్థి వసంత విషాల్ సాయి యాదవ్ 17 బాయ్స్ 40 కేజీ కేటగిరీ) లో బంగారు పతకం సాధించి జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపిక కావడం విశేషం. అలాగే గణేష్ 17 బాయ్స్ %--%45 కేజీ కేటగిరీ) లో వెండి పతకం సాధించారు. అదే విధంగా సమీర్ 14 బాలుర 35 కేజీ కేటగిరీ) లో వెండి పతకం సాధించి ములుగు జిల్లా, ఏటూరునాగారానికి మరింత గర్వకారణంగా నిలిచారు. ఈ ముగ్గురు విద్యార్థులు కోచ్ హుస్సేన్ శిక్షణలో ఈ విజయాలను సాధించగా, వారిని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అబ్బు (పలువు జిల్లా కరాటే అసోసియేషన్) హర్షాతిరేకంగా అభినందించారు. నిరంతర సాధన, క్రమశిక్షణ పట్టుదలతో ఈ విజయాలను సాధించిన విషాల్, గణేష్, సమీర్‌లను క్రీడా ప్రేమికులు, శిక్షకులు, తల్లిదండ్రులు హర్షాతిరేకంగా అభినందిస్తున్నారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి కీర్తి తీసుకురావాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు.

# గోనె సాల్మన్ రాజుకు ప్రభుత్వం నామినేట్ హూదా చైర్మన్ గా అవకాశం ఇవ్వాలి



**ఏటూర్ నాగారం డిసెంబర్ 29 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీకి నిత్యం అండగా నిలిచి క్రైస్తవ సమాజానికి సేవలు అందిస్తున్న ప్రొటెస్టెంట్ చర్చిల ప్రతినిధి గోనె సాల్మన్ రాజ్ కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి రాష్ట్రస్థాయిలో నామినేటెడ్ చైర్మన్ పదవి ఇవ్వాలని ములుగు జిల్లా క్రిస్టియన్ కమ్యూనిటీ అండ్ పాస్టర్స్ కమిటీ అధ్యక్షులు రెవరెండ్ పైడిపెల్లి ఎల్లేష కోరారు. ఆయన 2003 అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం ఎంతగానో క ృషి చేయడం జరిగిందన్నారు. తమ బ ృందంలోని ప్రతినిధికి రాష్ట్రస్థాయి చైర్మన్ పదవి ఇచ్చి ప్రభుత్వం తమను గౌరవించాలని అన్నారు. అలాగే తమ కమ్యూనిటీ బ ృందంలో ప్రతి ఒక్కరికి డైరెక్టర్లుగా ఇతర నామినేట్ పదవులు కేటాయించాలని కోరారు. గోనె సల్మాన్ రాజ్ 1983లో ఎన్ఎస్ యూ విద్యార్థి నాయకుడిగా కార్యకర్తగా నగర ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులు నిర్వహించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం 119 అసెంబ్లీ నియోజకవర్గాలలో పాస్టర్లు. క్రైస్తవ సంస్థలు. గోనె సాల్మన్ రాజుకు ఏకగ్రీవ తీర్మానం చేశారు. రానున్న రోజులలో హైదరాబాద్ కేంద్రంగా లక్ష మంది క్రైస్తవులతో సమావేశం నిర్వహిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలో ఉన్నటువంటి క్రైస్తవ జిల్లా అధ్యక్షులతో సమావేశం ఏర్పాటు చేసి గోనె సల్మాన్ రాజుకు కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి ఆయన సేవలు గుర్తించి చైర్మన్ పదవి తక్షణమే అందించాలని విజ్ఞప్తి చేశారు.



# పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలి

## - కాటారం డిఎస్పీ ఏ. సూర్యనారాయణ



**మహాముత్తారం,డిసెంబర్ 29. ప్రజాజ్యోతి:** పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని కాటారం డిఎస్పీ ఏ. సూర్యనారాయణ అన్నారు. వార్షిక తనిఖీలో భాగంగా సోమవారం ఆయన అడవి(మహా)ముత్తారం పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు.?ఈతనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ లో రికార్డ్సును మరియు పోలీసు సిబ్బంది కిట్స్ ను పరిశీలించారు. వారి యొక్క పని విధానాన్ని తెలుసుకొని, పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలాని సూచించారు. మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతం కావున తగు జాగ్రత్తలు తీసుకొని ఉద్యోగ నిర్వహణ చేయవలసిందిగా సిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమంలో కాటారం సిఐ నాగార్జున రావు స్థానిక ఎస్ఐ మహేందర్ కుమార్ రెండవ ఎస్ఐ మహేష్ మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎన్ హెచ్ ఆర్ సి నాయకులు



**చెన్నారావుపేట డిసెంబర్ 29 ( ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలం అమీనాబాద్ సొసైటీ పరిధిలో ఎల్లయ్యగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల అధ్యక్షులు మంద నరేష్ ఆధ్వర్యంలో పరిశీలించి రైతులకు తూకం లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని రైతులకు సకాలంలో డబ్బులు అదేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్ మరియు చెన్నారావుపేట మండల అధ్యక్షులు మంద నరేష్ మండల ప్రధాన కార్యదర్శి నూనె తిలక్ సహాయ కార్యదర్శి కోర్రె శివ ఇల్లందుల రాజుకుమార్ జరుపుల విజయ్ జక్కా చిన్న అశోక్ తదితరులు పాల్గొన్నారు..

# ఉపాధి హామీ పనులు ప్రారంభం

**టేకుమట్ల డిసెంబర్ 29 ప్రజాజ్యోతి న్యూస్:**



టేకుమట్ల మండలంలోని పెద్దంపల్లి,దుబ్యాల గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను సోమవారం సర్పంచ్ లు వ్యాసనవేని శ్రీలేఖ సతీష్ రావు,సంగి అంజలి కొబ్బరికాయ కొట్టిప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలోనిప్రజలందరూ సకాలంలో పనులకు హాజరై కొలతల ప్రకారం పనిచేసి సరైన లబ్ది పొందాలని తెలిపారు. గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పనులనుసద్వినియోగం చేసుకోవాలనిగ్రామ అభివ ృద్ధికి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ల ఫోరం అధ్యక్షులు సంగి రవి,ఉపసర్పంచులు శాస్త్రాల సమ్మయ్య, బిక్కినేని కిషన్ రావు, వార్డు సభ్యులు వాసాల నిలారవి,చిట్యాల ప్రమీల పోషాలు,బొంగోని వైష?వి నరేష్,కోడారి సుజాత రాజు,అంబుల కుమారస్వామి, సునీల్,వినోద్, స్వరూప,కవిత, బుచ్చమ్మ గ్రామ ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

# గణపురం గ్రామపంచాయతీలో ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు




**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 29 :** గణపురం గ్రామపంచాయతీలో సందర్శకుల దాహార్తిని తీర్చేందుకు సోమవారం ఆర్ఓ ప్లాంట్ ను సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ ప్రారంభించారు. గ్రామపంచాయతీ కార్యాలయానికి వివిధ పనులు నిమిత్తమై వచ్చే వారి సౌకర్యార్థం ప్లాంటు ఏర్పాటు చేయడం జరిగిందని రాధిక, శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్? గౌడ్, మాజీ కోఆప్షన్స్ సభ్యులు ఎండి చోటే మియా, వార్డు సభ్యులు కట్ట మురళి తదితరులు పాల్గొన్నారు.

# అధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన అప్పయ్య పల్లి సర్పంచ్ రమేష్

## గ్రామాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి




**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 29:** గణపురం మండలం అప్పయ్య పల్లి గ్రామ సర్పంచ్ ఎలక పెల్లి రమేష్ సోమవారం గణపురం తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ని గణపురం సీఐ కరా?కర్ రావు ఎస్ఐ రేఖ అశోక్ లను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామ అభివృద్ధికి సహకరించాలని అధికారులను కోరారు కలిసికట్టుగా పనిచేసి అప్పయ్య పల్లి పంచాయతీని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేలా సహాయ సహకారాలు అందజేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో బోలాడ్ల ప్రభాకర్ రెడ్డి. దోమల రాజయ్య. శనిగరప్ భద్రయ్య ఎలకపల్లి రవి లు పాల్గొన్నారు.

# పరశురాం పల్లి గ్రామాభివృద్ధికి సహకరించండి

## సింగరేణి జిఎంను కలిసిన సర్పంచ్ ఉడుత సాంబయ్య యాదవ్



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 29:** గణపురం మండలంలోని పరశురాంపల్లి గ్రామాభివృద్ధికి సహకరించాలని సోమవారం ఆ గ్రామ సర్పంచ్ ఉడుత సాంబయ్య యాదవ్ సింగరేణి జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాంబయ్య యాదవ్ గ్రామ సమస్యలను జిఎం దృష్టికి తీసుకెళ్లారు. సింగరేణి నిర్వాసిత గ్రామమైన పరుశురాం పల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సహకరించాలని జిఎం కు విజ్ఞప్తి చేశారు.

# రైతులు నట్టల నివారణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## గాంధీనగర్ సర్పంచ్ ఇంజపెల్లి శ్రీనివాస్

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 29.** గాంధీనగర్ గ్రామ నట్టల నివారణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని గాంధీనగర్ సర్పంచ్ ఇంజపెల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం గాంధీనగర్ గ్రామంలో గొర్రెలు మేకల మందలకు ఉచిత నట్టల నివారణ కార్యక్రమాన్ని గాంధీనగర్ గ్రామ సర్పంచ్ ఇంజపెల్లి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. గొర్రెలు మేకలకు ప్రతి సంవత్సరం మూడుసార్లు నట్టల నివారణ మందు త్రాగించాలని సూచించారు. పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ నట్టల నివారణ మందుల వల్ల గొర్రెలు



మేకలలో నట్టలను సమూలంగా నిర్మూలన జరుగుతుందని అదేవిధంగా జీవాల లో పునరుత్పత్తి సామర్థ్యం పెరిగి మరణాల శాతం తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాధం మమత- సుధాకర్, గొల్ల కురుమ పెద్దమనిషి పెంట చిరంజీవి, బొచ్చు అభిషేక్, బినివేన సమ్మయ్య, మాదం పోషాలు, బినవేన రాజు,జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు అప్పాల శ్రీనివాస్,జంగా నగేష్, ఇంజపల్లి ప్రవీణ్, కుర్రి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో ను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ రాధిక దంపతులు

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 29 :** గణపురం ఎంపీడీవో లంకపెల్లి భాస్కర్ ను సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ రాధిక శ్రీనివాస్ మాట్లాడుతూ



గ్రామపంచాయతీ అభివృద్ధిలో తమకు సహాయ సహకారాలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీడీవో లంకపెల్లి భాస్కర్ సానుకూలంగా స్పందిస్తూ అభివృద్ధిలో కలిసికట్టుగా పనిచేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు, సేవలు అందించేందుకు తన వంతు సహకరిస్తానని అన్నారు.

# నెక్కొండ సర్పంచ్‌కు మేరు సంఘం ఘన సన్మానం



**నెక్కొండ డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి):** ఇటీవల జరిగిన నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించిన సర్పంచ్‌ను మండల మేరు సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ మద్దతుతో బరిలోకి దిగి 842 ఓట్ల మెజారిటీతో గెలుపొందిన ఆయనను మేరు సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. భారీ విజయంతో సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన ఆయన, గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. సన్మాన గ్రహీతకు శాలువా కప్పి, పూలమాలలతో గౌరవించారు. ఈ కార్యక్రమంలో మండల మరియు పట్టణ మేరు సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు, ఇతర కార్యవర్గ సభ్యులు మరియు కుల బాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్పంచ్ కు సన్మానం చేసిన గ్రీన్ రే సోలార్ ఎనర్జీ మేనేజింగ్ డైరెక్టర్

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 29:** గణపురం గ్రామవాసి పత్యం శివకుమార్ గ్రీన్ రే సోలార్ ఎనర్జీమేనేజింగ్ డైరెక్టర్ సోమవారం గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి శ్రీనివాస్ రాధిక ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం వారితో గ్రీన్ రే సోలార్ యూనిట్ల ఏర్పాటుపై చర్చించారు. ఈ సందర్భంగా శివ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సోలార్ ద్వారా విద్యుత్తు వినియోగం వ్యవసాయం, గృహ అవసరాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. సోలార్ ద్వారా విద్యుత్తు బిల్లును ఆధార్ చేసుకోవచ్చని తెలిపారు. జిల్లా కేంద్రంలోనే గ్రీన్ రే సోలార్ ఎనర్జీ కార్యాలయం అందుబాటులో ఉందని, సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసుకునే ఔత్సాహికులు సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో 10వ వార్డు సభ్యుడు కట్ట మురళి తదితరులు పాల్గొన్నారు.




# అధికారులను కలిసిన గాంధీనగర్ సర్పంచ్ శ్రీనివాస్






**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 29:** గణపురం మండలం గాంధీనగర్ సర్పంచ్ ఇంజపెల్లి శ్రీనివాస్ సోమవారం మండల అధికారులను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ని ఎస్ఐ రేఖ అశోక్, ఎంపీడీవో లంకపెల్లి భాస్కర్ లను శాలువాలతో ఘనంగా సన్మానించి స్వీట్లు పంపిణీ చేసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

